# ١ ـ كِتَابُ الآدَابِ
# సంస్కార ప్రకరణం

**84వ అధ్యాయం**

## ٨٤ ـ بَابُ الْحَيَاءِ وَفَضْلِهِ وَالْحَثُّ عَلَى التَّخَلُّقِ بِهِ
## వ్రీడ, దాని మహత్యం, దాన్ని అలవరచుకోవాలనే ఉపదేశం

٦٨١ ـ عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عنهما أَنَّ رسولَ اللهِ ﷺ مَرَّ عَلَى رَجُلٍ مِنَ الأنْصَارِ وَهُوَ يَعِظُ أَخَاهُ في الحَيَاءِ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «دَعْهُ فَإِنَّ الحَيَاءَ مِنَ الإِيْمَانِ» متفقٌ عليه.

681. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఒకతని సమీపం నుండి వెళ్ళారు. ఆ సమయంలో అతను తన సోదరునికి “మరీ అంత ఎక్కువగా సిగ్గుపడకూడద”ని ఉపదేశిస్తున్నాడు. అది విని దైవప్రవక్త (సల్లం), “అతన్ని వదిలెయ్యి. నిస్సందేహంగా సిగ్గు కూడా విశ్వాసంలో అంతర్భాగమే” అని అన్నారు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

పై హదీసులో చెప్పబడిన వ్యక్తి చాలా ఎక్కువగా సిగ్గుపడేవాడని తెలుస్తోంది. అలాంటివారు ప్రాపంచిక వ్యవహారాల్లో యథేచ్ఛగా పనిచేయలేరు. సిగ్గు మనిషిని పాపకార్యాల నుండి, దగా, మోసం, కాపట్యాల నుండి కాపాడుతుంది. అందుకే అది విశ్వాసంలో అంతర్భాగమని చెప్పటం జరిగింది. ఈ లక్షణం మనిషికి పుట్టుకతో అలవడేదే. కాని మనిషి దాన్ని ధార్మికంగా ప్రయోజనకరమైనదిగా మలచుకోవాలి.

٦٨٢ ـ وعن عِمْرَانَ بنِ حُصَيْنٍ، رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «الحَياءُ لا يَأْتي إِلَّا بِخَيْرٍ» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ: «الحَياءُ خَيْرٌ كُلُّهُ» أوْ قَالَ: «الحَياءُ كُلُّهُ خَيْرٌ».

682. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "సిగ్గు వల్ల మేలే జరుగుతుంది." (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : సిగ్గు పూర్తిగా ప్రయోజన దాయకమే. అంటే దాని పరిణామం మేలుతో కూడుకొని ఉంటుంది.

*(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సిగ్గు మనిషిని దైవం పట్ల అవిధేయతకు పాల్పడటం నుంచి, దుర్నడత నుంచి, ఇంకా ఎన్నో పాపకార్యాల నుంచి కాపాడుతుంది. ఫలితంగా దానివల్ల సమాజానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అంతేకాదు పాపకార్యాలకు దూరంగా మసలుకోవటం వల్ల దేవుని దృష్టిలో కూడా అతను సచ్ఛీలుడైన దాసుడిగా పరిగణించబడతాడు. కనుక ఏ విధంగానయినా సిగ్గు వల్ల మేలే జరుగుతుంది.

٦٨٣ـ وعن أَبي هُريرةَ رضيَ الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «الإِيمَانُ بِضْعٌ وَسَبْعُونَ، أَوْ بِضْعٌ وَسِتُّونَ شُعْبَةً، فَأَفْضَلُهَا قولُ لا إِلٰهَ إلا الله، وَأَدْنَاهَا إِمَاطَةُ الأَذَى عَنِ الطَّرِيقِ، وَالحَيَاءُ شُعْبَةٌ مِنَ الإِيمَانِ» متفقٌ عليه. «البِضعُ»: بكسر الباءِ، ويجوز فتحها، وَهُوَ مِنَ الثَّلاثَةِ إلى العَشَرَةِ. وَ«الشُّعْبَةُ»: القِطْعَةُ وَالخَصْلَةُ. وَ«الإِمَاطَةُ»: الإِزَالَةُ. وَ«الأَذَى»: مَا يُؤْذِي كَحَجَرٍ وَشَوْكٍ وَطِينٍ وَرَمَادٍ وَقَذَرٍ وَنَحْوِ ذلك.

683. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : విశ్వాసానికి (ఈమాన్‌కు) డెబ్భై లేక అరవైకన్నా ఎక్కువ భాగాలున్నాయి. వాటిలో అత్యున్నత భాగం "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని పలకటం. అయితే జనులు నడిచేదారిలో నుండి (రాళ్ళు, ముళ్ళువంటి) బాధాకరమైన వస్తువులను తొలగించటం అట్టడుగున ఉన్న భాగం. ఇంకా వ్రీడ (సిగ్గు) కూడా విశ్వాసానికి సంబంధించిన ఒక విభాగమే. (బుఖారీ - ముస్లిం)

## ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'సత్కార్యాలు అనేక రకాలు' అనే అధ్యాయంలో కూడా

వచ్చింది. ఇక్కడ మళ్లీ దీనిని ప్రస్తావించటంలోని ఉద్దేశ్యం ఏమిటంటే, విశ్వాసంలో ఎన్నో స్థాయిలు, అంతస్తులు ఉన్నాయనీ, వాటిలో సిగ్గుకు కూడా ఒక స్థానం ఉందనీ, పైగా సిగ్గు మానవ అంతరంగాన్ని తీర్చిదిద్దటంలో ఎంతో ప్రభావవంతమైన పాత్రను పోషిస్తుంది కనుక దానికి విశ్వాసంలో అత్యంత ముఖ్యస్థానం ఉందని తెలియజెప్పటం.

٦٨٤ - وعن أَبي سعيدِ الخُدْرِيِّ رضي الله عنه، قال: كان رسولُ اللهِ ﷺ أَشَدَّ حَيَاءً مِنَ العَذْرَاءِ في خِدْرِهَا، فإذا رأَى شَيْئاً يَكْرَهُهُ عَرَفْنَاهُ في وَجْهِهِ. متفقٌ عليه. قال العلماءُ: حَقِيقَةُ الحَيَاءِ خُلُقٌ يَبْعَثُ عَلى تَرْكِ القَبِيحِ، وَيَمْنَعُ مِنَ التَّقْصِيرِ في حَقِّ ذِي الحَقِّ. وَرَوَيْنَا عَنْ أَبي القَاسمِ الجُنَيْدِ رَحِمَهُ اللهُ قَالَ: الحَيَاءُ رُؤْيَةُ الآلاءِ - أَي النِّعَمِ - وَرُؤْيَةُ التَّقْصِيرِ، فَيَتَوَلَّدُ بَيْنَهُمَا حَالَةٌ تُسَمَّى حَيَاءً.

684. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇంటి మూలన పరదాలో ఉండే కన్నెపిల్ల కన్నా ఎక్కువ బిడియస్తులు. ఏదయినా అయిష్టకరమైన వస్తువుని చూసినప్పుడు ఆయనకు కలిగే అయిష్టతను మేమాయన మొహాన్ని చూసే గుర్తుపట్టగలిగేవాళ్ళం. (బుఖారీ - ముస్లిం)

వాస్తవానికి వ్రీడ అనేది అసహ్యాకరమైన విషయాలను వదలిపెట్టమని ప్రేరేపించే గుణమనీ, హక్కుదారునికి హక్కు ఇవ్వకుండా వెలితి చేయటాన్నుంచి ఆపే గుణమనీ పండితులు అభిప్రాయపడుతున్నారు. మేము నకలుచేసిన అబుల్ ఖాసిం జునైద్ (రహ్మాలై) గారి అభిప్రాయం ప్రకారం వ్రీడ అంటే దేవుడు ప్రసాదించిన అనుగ్రహాల్ని, తమ వల్ల జరుగుతున్న తప్పుల్ని అవలోకనం చేసుకోవటం. ఆ రెండింటి మధ్య నుంచే వ్రీడ పుడుతుంది.

*(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)*